


రాహుల్ ఎప్పటికీ ప్రధాని కాలేరు.. రేవంత్ మోసం

# PCW తెలుగు దినపత్రిక

PCW News Broadcasting PVT Ltd




జిల్లాలో పొలిటికల్ వార్ ప్రకటించనున్న మహిళలు

Published from Hyderabad, circulated to:Hyderabad, Nalgonda, Khammam, Rangareddy, Sangareddy, Warangal, Mbnr, Kurnool, Kadapa, Amaravathi,Krishna

హైదరాబాద్ సంపుటి : 01 సంచిక - 86 ఎడిటర్: నయీంపాషా పేజీలు - 05 రూ - 03/- సోమవారం 25 మార్చి 2024


## బిల్లులు ఆపడం రాజ్యాంగ విరుద్ధం

- ద్రౌపది ముర్మపై సుప్రీంకోర్టులో ఫిర్యాదు
- కేరళ ప్రభుత్వ అనూహ్య చర్య



**న్యూఢిల్లీ,మార్చి 24 (పిసిడబ్ల్యూ న్యూస్):** రాష్ట్ర అసెంబ్లీ ఆమోదించిన నాలుగు బిల్లుల కు కారణం చెప్పకుండా నిలిపివేసినందుకు రాష్ట్రపతి ద్రౌపది ముర్మపై చర్యను కోరుతూ కేరళలోని సిపిఎం ప్రభుత్వం అనూహ్య రీతిలో సుప్రీంకోర్టును ఆశ్రయించింది. రాష్ట్రపతి చర్యను రాజ్యాంగ విరుద్ధంగా ప్రకటించాలని కోరుతూ కేరళ ప్రభుత్వం సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేసింది. యూనివర్సిటీ చట్టాలు(సవరణ)(నంబర్.2) బిల్లు, 2021, కేరళ సహకార సొసైటీల (సవరణ) బిల్లు, 2022, యూనివర్సిటీ చట్టాలు(సవరణ) బిల్లు, 2022, యూనివర్సిటీ చట్టాలు(సవరణ) (నంబ ర్ 3) బిల్లు, 2022 వంటి నాలుగు బిల్లులకు ఎటువంటి కారణాలు చెప్పకుండా ఆమోదం తెలియచేయకపోవడాన్ని రాజ్యాంగ వ్యతిరేకంగా ప్రకటించాలని తన పిటిషన్‌లో ప్రభుత్వం అర్థించింది. ఈ పిటిషన్‌లో ప్రతివాదులుగా కేంద్ర ప్రభుత్వం, రాష్ట్రపతికి కార్యదర్శి, కేరళ గవర్నర్ ఆరిఫ్ మొహమ్మద్ ఖాన్, ఆయన అదనపు కార్యదర్శిని ప్రతివాదులుగా సిపి ఎం సారథ్యంలోని ఎల్‌డిఎఫ్ ప్రభుత్వం చేర్చింది. రాష్ట్రపతి ఆమోదం కోసం పంపిన నాలుగు

వివరాలు 2లో

## జైలు నుంచి కేజ్రీవాల్ పాలన స్టార్ట్..

### - మంత్రికి తొలి ఉత్తర్వు జారీ



**న్యూఢిల్లీ,మార్చి 24 (పిసిడబ్ల్యూ న్యూస్):** ప్రస్తుతం ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్(ఇడి) కస్టడీలో ఉన్న ఢిల్లీ ముఖ్యమంత్రి అర్వింద్ కేజ్రీవాల్ నగర ప్రభుత్వ కార్యకలాపాలపై కస్టడీలో నుంచే తొలి ఆదేశం జారీ చేశారు. నగరంలోని కొన్ని ప్రాంతాలలో నెలకొన్న నీటి, మురుగునీటి సమస్యలను పరిష్కరించవలసిందని జల వనరుల శాఖ మంత్రి ఆతిషికి కేజ్రీవాల్ ఆదేశాలు జారీ చేశారు. ఆతిషి ఆదివారం విలేకరుల గోష్ఠిలో మాట్లాడుతూ, తనకు ఆ ఉత్తర్వు శనివారం అందిందని, స్వయంగా కష్టాల్లో ఉన్నప్పటికీ ఢిల్లీ ప్రజల పట్ల కేజ్రీవాల్ ఆందోళన వ్యక్తం చేస్తుండడం తన కన్నీళ్లు తెప్పించిందని తెలియజేశారు.ఎక్సైజ్ విధానంతో ముడిపడిన మనీ లాండరింగ్ కేసు సందర్భంగా కేజ్రీవాల్ (55)ను ఇడి గురువారం ఆయన అధికార నివాసం నుంచి అరెస్టు చేసింది. ఆప్ జాతీయ కన్వీనర్ కేజ్రీవాల్‌ను ఒక కోర్టు ఈ నెల 28 వరకు ఇడి కస్టడీకి శుక్రవారం పంపింది. వేసవి నెలలు సమీపిస్తున్నందున నీటి సరఫరాను పెంచడానికి కొరత ఉన్న ప్రాంతాలలో తగినన్ని వాటర్ ట్యాంకర్లను నియగించాలని కూడా ముఖ్యమంత్రి ఆదేశించినట్లు ఆతిషి తెలిపారు. ఈ విషయమై ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి, ఇతర అధికారులకు ఉత్తర్వులు జారీ చేయాలని కేజ్రీవాల్ ఆదేశించినట్లు మంత్రి చెప్పారు. అవసరమైతే లెఫ్టినెంట్ గవర్నక్ వికె సక్సేనా సాయం తీసుకోవలసిందని కూడా కేజ్రీవాల్ సూచించారని, సక్సేనా సాయం చేయగలరని ఆయన ఆశిస్తున్నారని ఆతిషి తెలిపారు.

#### జైలు నిబంధనలు ఏమి చెబుతున్నాయి?

జైలు నిర్బంధితులు వారంలో రెండు సమావేశాలు మాత్రమే నిర్వహించవచ్చునని ఢిల్లీ తీహార్ జైలు మాజీ లా ఆఫీసర్ సునీల్ గుప్తా సూచించారు. దాని వల్ల ముఖ్యమంత్రిగా తన బాధ్యతలు నిర్వహించడం కేజ్రీవాల్‌కు కష్టం అవుతుందని ఆయన అన్నారు. కేజ్రీవాల్ గృహ నిర్బంధంలో ఉన్నట్లయితే నిర్బంధంలో నుచి కేజ్రీవాల్ పాలనకు మార్గం సుగమం అవుతుంది. ఏ భవనాన్నైనా ఒక జైలుగా మార్చే అధికారం లెఫ్టినెంట్ గవర్నర్‌కు ఉన్నది. తనను గృహ నిర్బంధంలో ఉంచేలా ఆయనను కేజ్రీవాల్ ఒప్పించగలిగితే ఢిల్లీ ప్రభుత్వ దైనం దిన కార్యకలాపాలలో ఆయన భాగస్వామి కాగల అవకాశం లభిస్తుంది. 'ఏ భవనాన్నైనా జైలుగా ప్రకటించే అధికారం అడ్మినిస్ట్రేటర్‌కు ఉన్నది' అని సునీల్ గుప్తా చెప్పారు.

## టిడిపితో మాదిగలది శాశ్వత బంధం : చంద్రబాబు నాయుడు



**ఉండవల్లి,మార్చి 24 (పిసిడబ్ల్యూ న్యూస్):** తెలుగుదేశం పార్టీతో మాదిగలది శాశ్వత బంధం అని టిడిపి అధినేత నారా చంద్రబాబు నాయుడు అన్నారు. మాదిగ వర్గ ప్రజల అభ్యున్నతికి మొదటి నుంచీ పనిచేసిన పార్టీ తెలుగుదేశం పార్టీ అని చంద్రబాబు అన్నారు. టిడిపి విజయంలో మాదిగలు కీలక పాత్ర పోషించాలని చంద్రబాబు అన్నారు. ఏపిలోని ఉండవల్లిలో టిడిపి అధినేత చంద్రబాబుతో మందకృష్ణ మాదిగ, ఎంఆర్‌పిఎస్ నేతలు భేటీ అయ్యారు. చంద్రబాబు నాయుడుకు ఈ సందర్భంగా పలు అంశాలపై వినతిపత్రం ఇచ్చారు. రేపు కొత్త ప్రభుత్వం ఏర్పడిన తరువాత మొట్ట మొదటి సమావేశాల్లోనే ఎస్‌సి వర్గీకరణకు అనుకూలంగా తీర్మానం చేయాలని మందకృష్ణ కోరారు. రాజ్యాంగ బద్ద సంస్థల్లో మాదిగ వర్గానికి తగు ప్రాధాన్యం ఇవ్వాలని కోరారు. అలాగే అన్ని కార్పొరేషన్‌లలో, నామినేటెడ్ పదవుల్లో మాదిగ వర్గానికి పెద్ద ప్రాధాన్యం ఇవ్వాలని కోరారు. వైసీపీ ప్రభుత్వం ఎస్‌సిలకు రద్దు చేసిన అన్ని పథకాలు తిరిగి ప్రారంభించాలని విన్నవించారు.ఎన్‌డియేకు తమ మద్దతు ఉంటుందని మంద కృష్ణ మాదిగ ఈ సందర్భంగా చంద్రబాబుకు తెలిపారు. అనంతరం చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ 40 ఏళ్లుగా పార్టీని మాదిగ సామాజికవర్గం

వివరాలు 2లో

## అందరికీ హోలీ శుభాకాంక్షలు

### - ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి



**హైదరాబాద్, మార్చి 24 (పిసిడబ్ల్యూ న్యూస్):** రాష్ట్ర ప్రజలందరికీ తెలంగాణ ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి హోలీ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ప్రేమ ఆప్యాయత సంతోషాల హరివిల్లుగా, శాంతి సౌభ్రాతృత్వానికి ప్రతీకగా నిలిచే హోలీ రంగుల పండుగను అందరూ ఆనందంగా జరుపుకోవాలని అన్నారు. సహజ సిద్ధమైన రంగులతో సాంప్రదాయ పద్ధతులతో ఈ రంగుల పండుగను సంతోషంగా జరుపుకోవాలని అన్నారు. కొత్త ప్రభుత్వం రాష్ట్రంలో అనుసరిస్తున్న ప్రజా పాలనలో అటు సంక్షేమం, ఇటు అభివృద్ధి ఫలాలు అందరి కుటుంబాల్లో సప్త వర్ణ రంగుల శోభను నింపుతాయని అభిప్రాయపడ్డారు. కుల మతాలకు అతీతంగా అన్ని వర్గాల ప్రజల సమైక్యతను చాటిచెప్పే ఈ పండుగ దేశమంతటా కొత్త మార్పుకు శ్రీకారం చుడుతుందని అన్నారు. ప్రజల ఆశలు, ఆకాంక్షలకు అనుగుణంగా త్వరలోనే దేశంలో అన్ని వర్గాలకు న్యాయం చేకూర్చే కొత్త ప్రజాస్వామ్య వాతావరణం వెల్లివిరిస్తుందనే ఆశాభావం వ్యక్తం చేశారు.

## ఎన్నికల్లో మోడీ మరోసారి గెలుస్తారని సిఎం రేవంత్‌రెడ్డికి తెలుసు



**హైదరాబాద్, మార్చి 24 (పిసిడబ్ల్యూ న్యూస్):** కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారలోకి వచ్చే ప్రసక్తే లేదని, కూటమి ఏర్పాటు చేసిన రోజుకో పార్టీ దూరమైతుందని మహబూబ్‌నగర్ ఎంపి అభ్యర్థి డికె. అరుణ ఎద్దేవా చేశారు. వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో ఎన్డీఏ కూటమి, మోడీనే గెలుస్తారనే విషయం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కూడా తెలుసని ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఆదివారం పార్టీ రాష్ట్ర కార్యాలయంలో ఆమె మీడియాతో మాట్లాడుతూ తెలంగాణ అభివృద్ధి చెందాలంటే కేంద్రంలో మరోసారి బిజెపి ప్రభుత్వమే అధికారంలోకి రావాలన్నారు.వచ్చే లోక్ సభ ఎన్నికల్లో తెలంగాణలో తమ పార్టీ 12 నుండి 15 స్థానాలు గెలుస్తుందని జోస్యం చెప్పారు. కాంగ్రెస్, బిఆర్‌ఎస్ పార్టీలు చీకటి ఒప్పందం చేసుకుని అభ్యర్థులను ఎంపికలో పరస్పర సహకారం చేసుకుంటున్నారని విమర్శించారు. రోజు రోజుకు దేశంలో మోడీకి ఆదరణ పెరుగుతుండటంతో ఓర్వలేక ఈరెండు పార్టీలు అసత్య ఆరోపణలు చేస్తున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. రెండు పార్టీల నాయకులు ఎన్ని రాజకీయ ఎత్తుగడలు వేసిన బిజెపి విజయాన్ని ఆపలేరని పేర్కొన్నారు.

## యూట్యూబ్ చానెళ్లకు కేటీఆర్ హెచ్చరిక



**హైదరాబాద్, మార్చి 24 (పిసిడబ్ల్యూ న్యూస్):** బాధ్యతాయుతంగా వ్యవహరించాల్సిన కొన్ని యూట్యూబ్ ఛానళ్లు ఎలాంటి ఆధారాలు లేకుండా అడ్డగోలుగా, అసత్యాలను పదేపదే ప్రసారం చేస్తున్నాయని బిఆర్‌ఎస్ నేత కేటీఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజలను తప్పుదోవ పట్టించేలా థంబ్ నెయిల్స్ పెడుతూ, వార్తల పేరుతో శుద్ధ అబద్ధాలను చూపిస్తున్నాయని, గుడ్డి వ్యతిరేకత వలనో లేదా అధికార పార్టీ ఇచ్చే డబ్బులకు ఆశపడో ఇలాంటి నేరపూరితమైన, చట్టవిరుద్ధమైన వీడియోలను, ఫేక్ న్యూస్ లను ప్రచారం చేస్తున్నాయని ఆయన అన్నారు. ఈ మేరకు ఆయన ఎక్స్ లో ట్వీట్ చేశారు.'గతంలో మాపై అసత్య ప్రచారాలను, అవాస్తవాలను ప్రసారం చేసిన, ప్రచురించిన మీడియా సంస్థలపైన కూడా న్యాయపరమైన చర్యలు ప్రారంభించాం. ప్రస్తుతం కొన్ని యూట్యూబ్ ఛానల్స్ చేస్తున్న ఈ దుర్మార్గపూరిత, కుట్రపూరిత చర్యలను చట్టబద్ధంగా ఎదుర్కొంటాం. అసత్యాలను అదేపనిగా ప్రచారం చేసి, అడ్డమైన థంబ్ నైల్స్ తో వార్తల పేరిట ప్రాపగండాకు పాల్పడుతున్న యూట్యూబ్ ఛానళ్లపైన పరువు నష్టం కేసులు నమోదు చేయడంతో పాటు క్రిమినల్ చర్యలు కూడా తీసుకుంటాం' అని కేటీఆర్ హెచ్చరించారు.

## రాష్ట్ర ప్రజలకు కెసిఆర్ హోలీ శుభాకాంక్షలు



**హైదరాబాద్, మార్చి 24 (పిసిడబ్ల్యూ న్యూస్):** హోలీ పండుగ సందర్భంగా రాష్ట్ర ప్రజలకు బిఆర్‌ఎస్ అధినేత కెసిఆర్ శుభాకాంక్షలు తెలిపారు. నిత్య జీవనంలోని కష్టాలను కాసేపు మరిచి, వయోభేదం లేకుండా అన్ని వర్గాల ప్రజలు కలిసిమెలిసి కేరింతలతో ఆనందోత్సాహాల నడుమ రంగులతో జరుపుకునే ప్రకృతి పండుగ హోలీ అని పేర్కొన్నారు. హోలీ పండుగ భారతీయ సామాజిక సాంస్కృతిక జీవన ప్రత్యేకతను చాటుతుందని వ్యాఖ్యానించారు. వసంతాన్ని తమ జీవితాల్లోకి ఆహ్వానిస్తూ జరుపుకునే హోలీ పర్వదిన సందర్భంగా ఆ ప్రకృతీమాత ప్రజలందరినీ చల్లగా చూడాలని కెసిఆర్ ప్రార్థించారు.

## భారీగా నగదు పట్టివేత



## కాంగ్రెస్‌లో చేరిన సతీష్ మాదిగ



**హైదరాబాద్, మార్చి 24 (పిసిడబ్ల్యూ న్యూస్):** బిజెపి అనుసరిస్తున్న విధానాలు నచ్చకే ఆ పార్టీకి రాజీనామా చేసి కాంగ్రెస్‌లో చేరినట్లు బిజెపి కార్యవర్గ సభ్యులు సతీష్ మాదిగ తెలిపారు. గాంధీభవన్‌లో ఏర్పాటు చేసిన విలేకరులతో సతీష్ మాదిగ మాట్లాడుతూ తాను బిజెపి కార్యవర్గ సభ్యుడిగా పని చేశానని, మొన్నటి అసెంబ్లీ ఎన్నికల్లో అచ్చంపేట బిజెపి అభ్యర్థిగా పోటీ చేశానని ఆయన తెలిపారు. ఎస్సీ, ఎస్టీలకు అన్ని విధాలా అభివృద్ధి కోసం కృషి చేసింది కాంగ్రెస్ పార్టీ అని ఆయన తెలిపారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో రాష్ట్ర వ్యాప్తంగా ఉన్నా పేద బడుగు, బలహీన వర్గాలను,మాదిగలను సంఘటితం చేసి నాగర్‌కర్నూల్ పార్లమెంట్ తో పాటు రాష్ట్రం లో కాంగ్రెస్ పార్టీని గెలిపించడానికి కృషి చేస్తానని సతీష్ మాదిగ అన్నారు. ఆదివారం ఉదయం టిపిసిసి సీనియర్ ఉపాధ్యక్షుడు, మాజీ ఎంపి డా.మల్లురవి ఆధ్వర్యంలో బిజెపి కార్యవర్గ సభ్యులు సతీష్ మాదిగ కాంగ్రెస్ పార్టీలో చేరారు. సతీష్ మాదిగతో సుదీర్ఘంగా చర్చలు జరిపి తనకు ఎన్నికల్లో మద్దతు తెలపాలని మల్లురవి కోరారు. మల్లురవి అడిగిన వెంట నే సతీష్ మాదిగ సానుకూలంగా స్పందిస్తూ కాంగ్రెస్‌లో చేరారు.

## బిల్లులు ఆపడం రాజ్యాంగ విరుద్ధం

(మొదటి పేజీ తరువాయి)

బిల్లులతోపాటు మొత్తం ఏడు బిల్లులను పెండింగ్‌లో పెట్టిన గవర్నర్ ఖాన్‌పై చర్యలు తీసుకోవాలని ప్రభుత్వం తన పిటిషన్‌లో కోరింది. సుదీర్ఘకాలంపాటు, నిరవధికంగా బిల్లులను ఆమోదించకుం డా పెండింగ్‌లో పెట్టడం, కొన్నిటిని రాష్ట్రపతి ఆమోదం కోసం పంపించడం వంటి గవర్నర్ చర్యలు రాజ్యాంగంలోని 14వ అధికరణను ఉల్లంఘించడమేనని ఎల్‌డిఎఫ్ ప్రభుత్వం పేర్కొంది.రాష్ట్ర ప్రభుత్వ పరిధిలోకి వచ్చే నాలుగు బిల్లులను కేంద్ర ప్రభుత్వ సలహాతో రాష్ట్రపతి పెండింగ్‌లో ఉంచడం రాజ్యాంగ ఉల్లంఘన అవుతుందని కూడా కేరళ ప్రభుత్వం తన పిటిషన్‌లో పేర్కొంది. అంతేగాక రాజ్యాంగంలోని 21వ అధికరణ కింద కేరళ ప్రజలకు లభించే హక్కులను హరించి రాష్ట్ర అసెంబ్లీ ఆమోదించిన ప్రజా సంక్షేమ బిల్లుల ప్రయోజనాలు ప్రజలకు దక్కకుండా చేస్తున్నారని రాష్ట్ర ప్రభుత్వం ఆరోపించింది. గత ఏడాది కూడా అనేక బిల్లులను ఆమోదించకుండా గవర్నర్ పెండింగ్‌లో పెట్టడాన్ని సవాలు చేస్తూ కేరళ ప్రభుత్వం సుప్రీంకోర్టును ఆశ్రయించగా నవంబర్ 20న గవర్నర్‌కు సుప్రీంకోర్టు నోటీసు జారీచేసింది.

## టిడిపితో మాదిగలది శాశ్వత బంధం : చంద్రబాబు నాయుడు

(మొదటి పేజీ తరువాయి)

ఆదరిస్తోందని అన్నారు. అలాంటి మాదిగ వర్గాన్ని పైకి తెచ్చేందుకు తాను ఎప్పుడూ ప్రాధాన్యం ఇస్తానని చెప్పారు. ఏపిలో తెలుగుదేశం గెలుపు మాదిగల గెలుపు అవుతుందని అన్నారు. ప్రభుత్వంపై తెలుగు దేశం ఎంత గట్టిగా పోరాడుతుందో%ా%.అంతకంటే గట్టిగా ఎంఆర్పిఎస్ పోరాటం చేస్తోందని అన్నారు. మాదిగ సామాజికవర్గాన్ని అధికారంలో భాగస్వాములు చేస్తా అని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా మాదిగ సమస్యలపై చంద్రబాబుతో మందకృష్ణ ప్రత్యేకంగా చర్చించారు. అధికారంలోకి వచ్చిన తరవాత మాదిగ వర్గానికి న్యాయం చేయాలని కోరారు. దళితులపై వైసీపీ ప్రభుత్వ దమనకాండను ఎదుర్కోవడంలో మందకృష్ణ చేస్తున్న పోరాటాన్ని చంద్రబాబు ప్రత్యేకంగా అభినందించారు.

## నయా భారత్‌కు చిహ్నం నౌసేనా భవన్: నేవీ చీఫ్ అడ్మిరల్

**న్యూఢిల్లీ,మార్చి 24 (పిసిడబ్ల్యూ న్యూస్):** భారత్ నేవీ ప్రధాన కేంద్రం నౌసేనా భవన్, కేవలం భవనం మాత్రమే కాదని, నయాభారత్‌కు, నయా నౌసేనకు సంకేతమని నేవీ చీఫ్ అడ్మిరల్ ఆర్. హరికుమార్ వెల్లడించారు. ఢిల్లీ కంటోన్మెంట్‌లో ఉన్న ఈ కాంప్లెక్స్ అత్యంత ఆధునిక వసతులతో, సాంకేతిక సౌకర్యాలతో కూడుకున్నది.గత వారమే కేంద్ర రక్షణ మంత్రి రాజేంద్రనాథ్ ఈ భవనాన్ని ప్రారంభించార. నూతన నౌసేనా భవన్ కాంప్లెక్స్ వద్ద ఆదివారం పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఇది దేశానికి, జాతికి పురోగతి అని, సాగర రక్షణ వారసత్వం నుంచి భారత నేవీ చరిత్ర నుంచి స్ఫూర్తి చెందినదని, అభివృద్ధి చెందుతున్న భారత ఆకాంక్షలను, సాగర రక్షణ అవగాహనను ప్రాతినిధ్యం వహిస్తుందని హరికుమార్ పేర్కొన్నారు.



# 107 మందితో బిజెపి ఐదో జాబితా విడుదల

**- తెలంగాణలో 17 సీట్లకు అభ్యర్థుల ఎంపిక పూర్తి చేసిన హైకమాండ్**

**హైదరాబాద్, మార్చి 24 (పిసిడబ్ల్యూ న్యూస్):**భారతీయ జనతా పార్టీ ఐదో జాబితా విడుదల చేసింది. 107 మంది కూడిన జాబితా విడుదల చేయగా అందులో తెలంగాణకు సంబంధించిన రెండు స్థానాలకు అభ్యర్థులను ప్రకటించింది. వరంగల్‌కు అరూరి రమేష్, ఖమ్మం స్థానానికి తాండ్ర వినోద్‌రావును ప్రకటించింది. దీంతో తెలంగాణలో 17 సీట్లకు ఎంపి అభ్యర్థుల ఎంపిక పూర్తియింది. అదే విధంగా ఆంధ్ర ప్రదేశ్‌కు చెందిన అరకు స్థానానికి కొత్తపల్లి



గీత, అనకాపల్లి సిఎం రమేష్, రాజమండ్రి డి. పురంద్రేశ్వరి, నర్సాపూర్ భూపతిరాజు శ్రీనివాస్ వర్మ, తిరుపతి స్థానానికి వరప్రసాద్, రాజంపేట ఎన్. కిరణ్‌కుమార్ రెడ్డిని ప్రకటించింది.కాగా ఇటు అభ్యర్థుల వివరాలను విషయానికి వస్తే.. ఖమ్మం తాండ్ర వినోద్‌రావు ప్రజా సేవకు , ఆధ్యాత్మిక ధార్మిక కార్యక్రమాలకు అంకితమైన కుటుంబం నుంచి వచ్చారు. వీరి స్వగ్రామం కొత్తగూడెం భద్రాద్రి జిల్లా ముల్కలపల్లి మండలం తిమ్మంపేట గ్రామం. వినోద్‌రావు గత దశాబ్దానికి పైగా సోషల్ వర్కర్‌గా పలు స్వచ్ఛంద సంస్థలలో ఉన్నత బాధ్యతలు సమర్థంగా నిర్వహించి పేదలకు సేవ చేశారు.

# భారీగా నగదు పట్టివేత

**హైదరాబాద్, మార్చి 24 (పిసిడబ్ల్యూ న్యూస్):**పార్లమెంట్ ఎన్నికల ప్రకటన నేపథ్యంలో హైదరాబాద్ జిల్లాలో ఎన్నికల ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు భారీగా నగదు పట్టుకున్నారు. ఎన్నికల తనిఖీల్లో భాగంగా శనివారం ఉదయం 6 గంటల నుంచి ఆదివారం ఉదయం 6 గంటల వరకు హైదరాబాద్ జిల్లాలో వివిధ ఎన్నికల ఎన్ఫోర్స్మెంట్ విభాగాల అధికారులు రూ. 46,61,000 నగదును పట్టుకున్నారు. రూ. 6,23,414 విలువైలన వివిధ రకాల వస్తువులను సీజ్ చేసినట్లు జిల్లా ఎన్నికల అధికారి, జిహెచ్ఎంసి కమిషనర్ రోనాల్ రోస్ తెలిపారు. ఫ్లయింగ్ స్క్వాడ్ ద్వారా రూ. 2,03,500 నగదు పట్టుకొని సీజ్ చేశారు.పోలీసులు రూ.44,57,500 నగదు పట్టుకుని సీజ్ చేసినట్లు తెలిపారు.



నగదు, ఇతర వస్తువుల రవాణా పై 21 ఫిర్యాదులు వచ్చాయని, వాటిని పరిశీలించి పరిష్కారం చేసినట్లు, చివరి రోజు వరకు 14 ఎఫ్ఐఆర్ నమోదు చేశామని తెలిపారు. అక్రమ మద్యం 369.72 లీటర్లను పట్టుకుని 10 మందిపై కేసులు నమోదు చేశామని తెలిపారు. పది మందిని అరెస్టు చేశామని తెలిపారు.ఎన్నికల నోటిఫికేషన్ జారీ అయినప్పటి నుండి ఇప్పటి వరకు రూ. 2,20,21,800 నగదు, 29 లక్షల 85 వేల 378 రూపాయల విలువ గల ఇతర వస్తువులను సీజ్ చేశామని తెలిపారు. అంతేకాకుండా 684.17 లీటర్ల అక్రమ మద్యాన్ని పట్టుకొని 41 ఈ మందిపై కేసులు నమోదు చేసి 43 మందిని అరెస్ట్ చేసినట్లు జిల్లా ఎన్నికల అధికారి తెలిపారు.

## రాజమహేంద్రవరం నుంచి పురంధేశ్వరి పోటీ



**అమరావతి, మార్చి 24 (పిసిడబ్ల్యూ న్యూస్):**రానున్న లోక్‌సభ ఎన్నికల కోసం భారతీయ జనతా పార్టీ (బిజెపి) తమ అభ్యర్థుల పేర్లతో ఐదవ జాబితా విడుదల చేసింది. ఆ జాబితా ప్రకారం, మండి (హెచ్‌పి) నుంచి సినీ నటి కంగనా రనౌత్ పోటీ చేయనున్నారు. కాంగ్రెస్ అగ్ర నేత రాహుల్ గాంధీ పోటీ చేయనున్న కేరళలోని వాయనాడ్ స్థానానికి బిజెపి అభ్యర్థిగా కె సురేంద్రన్‌ను ఎంపిక చేశారు. కురుక్షేత్ర (హర్యానా) నుంచి నవీన్ జిందాల్, బెల్గామ్ (కర్నాటక) నుంచి జగదీష్ శెట్టార్ పోటీ చేయనున్నారు. ఆంధ్ర ప్రదేశ్‌లోని స్థానాలకు బిజెపి అభ్యర్థులను ప్రకటించింది. ఎపి బిజెపి చీఫ్ పురంధేశ్వరి రాజమహేంద్రవరం స్థానం నుంచి పోటీ చేయనుండగా, రాజంపేట నుంచి కిరణ్ కుమార్ రెడ్డిని,అరకు నుంచి కొత్తపల్లి గీతను అనకాపల్లి నుంచి సిఎం రమేష్‌ను, నరసాపురం నుంచి భూపతిరాజు శ్రీనివాస వర్మను, తిరుపతి (ఎస్‌సి) నుంచి వరప్రసాదరావును బిజెపి ఎంపిక చేసింది. యుపిలోని పిలిభిత్ సీటుకు వరుణ్ గాంధీని తప్పించి మాజీ కాంగ్రెస్ నేత జితిన్ ప్రసాదను బిజెపి అభ్యర్థిగా ప్రకటించింది. మాజీ కేంద్ర మంత్రి మేనకా గాంధీని యుపిలోని సుల్తాన్‌పూర్ నుంచి అభ్యర్థిగా నిలిపింది. కలకత్తా హైకోర్టు మాజీ న్యాయమూర్తి అభిజిత్ గంగూలీకి బెంగాల్‌లో తామ్లుక్ సీటును బిజెపి కేటాయించింది. టిఎంసి నుంచి ఇటీవల బిజెపిలో చేరిన అర్జున్ సింగ్, తపస్ రాయ్‌లకు వరుసగా బారక్‌పూర్, కోల్‌కతా నార్త్ సీట్లను కేటాయించింది.

## మోడీని 28 పైసల పిఎంగా పిలవాలి: ఉదయనిధి స్టాలిన్

**చెన్నై,మార్చి 24 (పిసిడబ్ల్యూ న్యూస్):** నిధుల కేటాయింపు విషయంలో బిజెపి నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరును తమిళనాడు మంత్రి, డిఎంకె నేత ఉదయనిధి స్టాలిన్ తప్పు పట్టారు. రాష్ట్రం పన్నుగా చెల్లించిన మొత్తంలో 28 పైసలను మాత్రమే కేంద్రం ఇచ్చిందని, బిజెపి పాలిత రాష్ట్రాలు ఎక్కువ మొత్తంఅందుకున్నాయని ఆయన ఆరోపించారు. రామనాథపురం, థెనిలలో వేర్వేరు ర్యాలీలలో ప్రసంగించిన ఉదయనిధి స్టాలిన్ మోడీపై విమర్శనాస్త్రాలు సంధించారు.'ఇక మీదట ప్రధానిని మనం '28 పైసల పిఎం' అని పిలవాలి' అని ఆయన అన్నారు. ఆయనబిజెపి నేతృత్వంలోని కేంద్రంపై విమర్శలను కొనసాగించారు. తమిళనాడులో పిల్లల భవిష్య త్తును నాశనం చేయడానికి కేంద్రం జాతీయ విద్యా విధానాన్ని తీసుకువచ్చిందని ఉదయనిధి ఆరోపించారు.



## క్రాస్ ఓటింగ్‌కు పాల్పడిన నలుగురు ఎమ్ఎల్ఎలకు భద్రత



**హైదరాబాద్, మార్చి 24 (పిసిడబ్ల్యూ న్యూస్):** ఫిబ్రవరి 27న జరిగిన రాజ్యసభ ఎన్నికల్లో బీజేపీకి ఓటు వేసేందుకు క్రాస్ ఓటింగ్‌కు పాల్పడిన నలుగురు సమాజ్‌వాది (ఎస్‌పి ) ఎమ్ఎల్ఎలకు వై కేటగిరి భద్రత కల్పించినట్లు ప్రభుత్వ వర్గాలు వెల్లడించాయి. అభయ్‌సింగ్ (గొసైగంజ్) మనోజ్‌కుమార్ పాండే ( ఉంచహార్) , రాకేష్ ప్రతాప్ సింగ్ ( గౌరీగంజ్ ) వినోద్ చతుర్వేది ( కల్పి) అనే ఈ నలుగురు ఎమ్ఎల్ఎలకు వై కేటగిరి భద్రత కల్పించారు. ఈ కేటగిరి భద్రతలో భాగంగా ఎనిమిది మంది సిఆర్‌పిఎఫ్ సిబ్బంది ఈ ఎమ్ఎల్ఎలకు రక్షణగా ఉంటారు. వీరిలో ఐదుగురు ఆ ఎమ్ఎల్ఎల ఇళ్లకు , మిగతా వారు ఆ ఎమ్ఎల్ఎలతో కలిసి ప్రయాణిస్తారు.

## తప్పుడు ఆరోపణలు చేస్తే చట్టరీత్యా చర్యలు.. హెచ్చరించిన రాజ్యసభ సభ్యుడు సంతోష్

**హైదరాబాద్, మార్చి 24 (పిసిడబ్ల్యూ న్యూస్):** తప్పుడు ఆరోపణలు చేస్తే సహించేది లేదని.. చట్టరీత్యా చర్యలు తీసుకుంటానని రాజ్యసభ సభ్యుడు సంతోష్‌రావు హెచ్చరించారు. స్థలాన్ని కబ్జా చేశారన్న ఆరోపణలతో బంజారాహిల్స్ పోలీస్‌స్టేషన్‌లో కేసు నమోదవగా.. ఆయన స్పందించారు. తాను ఎలాంటి కబ్జాకు పాల్పడలేదని.. తాను కొనుగోలు చేసిన భూమిపై ఎవరైనా విచారణ చేసుకోవచ్చని స్పష్టం చేశారు. ఇది రాజకీయ దురుద్దేశంతో నమోదు చేసిన కేసని.. 32 సంవత్సరాలుగా వివాదంలో లేని భూమి ఇప్పుడు ఎలా వివాదంలోకి వచ్చింది ? ప్రశ్నించారు.తనపై తప్పుడు ఆరోపణలు చేసిన వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకుంటానన్నారు. న్యాయపరమైన అంశాలుంటే ముందుగా నోటీసులు ఇవ్వాలని.. ఫోర్జరీ చేశానని నేరుగా పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారన్నారు. మా పార్టీపై, నాపై రాజకీయ కక్షతో బురద జల్లాలని చూస్తే సహించేది లేదన్నారు. వివాద ఇంటి స్థలం 1350 గజాలు అని పోలీసులు, మీడియా పేర్కొంటుందని.. తాను కొన్నది 904 గజాల ఇంటి స్థలం మాత్రమేనన్నారు. తాను షేక్‌పేటలో 904 చదరపు గజాల ఇంటి స్థలాన్ని 2016లో చట్టబద్ధంగా కొనుగోలు చేశానని తెలిపారు.రూ.3.81కోట్లు చెల్లించి బాజాప్తా సేల్ డీడ్ ద్వారా స్థలాన్ని కొనుగోలు చేశానని.. రిజిస్ట్రేషన్ శాఖ ఆధ్వర్యంలో కొనుగోలు చేశాను కాబట్టి ఫోర్జరీ అనే మాటకు తావేలేదన్నారు. ఎనిమిది సంవత్సరాలుగా ఈ స్థలంపై ఎలాంటి న్యాయవివాదం లేదని.. నాకు ఇంటి స్థలాన్ని అమ్మిన శ్యామ్‌సుందర్ 1992లో ఆ స్థలాన్ని కొనుగోలు చేశారన్నారు. తాను కొనుగోలు చేసిన తర్వాత ఆ భూమిలో ఎలాంటి నిర్మాణలు చేపట్టలేదని ఎంపీ తెలిపారు. శ్యామ్‌సుందర్, అంతకన్నా ముందు వాళ్లు చేపట్టిన నిర్మాణాలే కొనసాగుతున్నాయన్నారు. ఆ స్థలం గడిచిన 32 సంవత్సరాలుగా నాకు అమ్మిన వ్యక్తి, నా ఆధీనంలోనే ఉన్నాయని.. ఎలక్షన్ అఫిడవిట్‌లో స్థలం వివరాలను పేర్కొన్నట్లు వివరించారు.



# మృతుడి కుటుంబానికి గీసుకొండ పోలీసులు ఆర్థిక సాయం, నిత్యవసర వస్తువులు అందజేత

**హనుమకొండ ప్రతినిధి, మార్చి 24 (పిసిడబ్ల్యూ న్యూస్):** గీసుకొండ మండలం మొగిలి చర్ల(గోపాల్ రెడ్డి నగర్ )కు చెందిన భవన కార్మికుడు ఉడత శివ ఇటీవల ఆత్మహత్య చేసుకోగా..., ఆది వారం గీసుకొండ సర్కిల్ ఇన్స్పెక్టర్ పవన్ కుమార్, సబ్ ఇన్స్పెక్టర్లు వెంకన్న ,జానీ పాషా, ఆర్థిక సహాయంతో పాటు నిత్యవసర వస్తువులు అందజేసి సేవా భావాన్ని చాటారు. కాగా మృతుడికి తల్లి ,భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు, యజమాని మృతితో అనాధలైన కుటుంబాన్ని పోలీసులు మానవతా దృక్పథంతో రూ. 5 వేలు ఆర్థిక సహాయం, 100 కేజీల బియ్యం, నిత్యవసర వస్తువు



లను అందించారు. ఈ సందర్భంగా సిఐ పవన్ కుమార్ మాట్లా డుతూ.. క్షణిక ఆవేశం లో ఉడత శివ ఆత్మహత్య చేసుకోవడంతో అతని కుటుంబమంతా రోడ్డున పడిందని ,ఇలాంటి ఘటనలు మరి ఎక్కడ జరగకుండా ఎన్ని అవంతరాలు, బాధలు వచ్చిన కష్టాలు వచ్చిన అన్నిటిని తట్టుకొని నిలవవలసిన అవసరం ఉందన్నారు. కుటుంబ కలహాలతో ఎవరు కూడా అఘాయిత్యాలు చేసుకోకూడదని, ఏమైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకురావాలని సిఐ తెలిపారు. ఈ కార్యక్రమంలో కానిస్టేబుల్ హరికృష్ణ పోలీస్ సిబ్బంది, మొగిలి చర్ల యువకులు పాల్గొన్నారు.

# ఇంటర్ స్పాట్ క్యాంపులో సమస్యలు తీర్చాలని టీజీపీఎల్ఏ నాయకుల వినతి

**హన్మకొండ ప్రతినిధి, మర్చి 24(పీసీడబ్ల్యూ న్యూస్):** ఇంటర్మీడియట్ మూల్యాంకన కేంద్రంలో వివిధ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ తెలంగాణా ప్రైవేట్ లెక్చరర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు పులి శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో ప్రైవేట్ అధ్యాపకులు ఇంటర్మీడియట్ బోర్డ్ అధికారులకు హన్మకొండ మూల్యాంకన కేంద్రంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా టిజిపిఎల్ఏ రాష్ట్ర అధ్యక్షుడు పులి శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ.. గత సంవత్సరం ఇంటర్ ముల్యాంకనం భత్యం 20శాతం తగ్గించి అధ్యాపకుల అకౌంట్ లలో జమ చేశారని ఇప్పటివరకు సంవత్సరం గడుస్తున్నా.. అవి విడుదల చేయలేదని



వెంటనే జమ చేయాలని అన్నారు. గత పద్దతిలో క్యాంప్ అయిపోగానే వెంటనే డబ్బులు జమ చేయాలని, ప్రైవేట్ లెక్షరర్స్ కు ఎండాకాలంలో కాలేజ్ యాజమాన్యాలు జీతాలు ఇవ్వరని, అయినా వ్యయ ప్రయాసలకు ఓర్చుకుని వివిధ దూర ప్రాంతాల నుంచి అధ్యాపకులు వస్తారని, కావున వెంటనే డబ్బులు జమ చేయాలని బోర్డ్ అధికారులను కోరారు. గత సంవత్సరం కట్ చేసిన 20శాతం డబ్బులు వెంటనే అకౌంట్‌లలో జమ చేయకపోతే విధుల బహిష్కరించి నిరసన వ్యక్తం చెపడతామని అన్నారు. ఈ కార్యక్రమంలో టిజిపిఎల్ఏ రాష్ట్ర అధ్యక్షుడు పులి శ్రీనివాస్ గౌడ్, ఉపాధ్యక్షుడు ప్యాట శ్రీనివాస్, హన్మకొండ జిల్లా అధ్యక్షుడు మందపురం సతీష్, సూర రాజేందర్, మార్క కిరణ్, బాలరాజు, ప్రసాద్. తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో పొలిటికల్ వార్ ప్రకటించనున్న మహిళలు

**- మహిళ న్యాయవేదిక అధ్యక్షురాలు పబ్బ ఉమా రాజేందర్ గౌడ్**



**హనుమకొండ, మార్చి 24 (పిసిడబ్ల్యూ న్యూస్):** హన్మకొండ జిల్లా కేంద్రంలో మహిళల సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన పబ్బా ఉమా రాజేందర్ గౌడ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం లో మహిళా జనాభా 50% పైగా ఉన్నారు. మహిళా ఓట్లను దృష్టిలో పెట్టుకొని పలు రకాల పథకా లను కాంగ్రెస్ పార్టీ ప్రకటించారు. ఓట్ల కోసం నానా తంటాలు పడు చున్న పార్టీ కాంగ్రెస్ పార్టీ జాతీయ ప్లీనరీలో కాంగ్రెస్ పార్టీ అధినాయకురాలు సోనియా గాంధీ మహిళలకు జనాభా దామాషా ప్రకారం సీట్లు ఇస్తానని హామీ ఇచ్చినప్పటికి దళిత మహిళ భారతి కి వరంగల్ పార్లమెంట్ సీటు కేటాయించడంలో మొఖం చాటేయడం బాధాకరం అని ఉమా రాజేందర్ గౌడ్ విచారం వ్యక్తంచేశారు. గత అసెంబ్లీ ఎన్నికలలో ప్రతి ఎమ్మెల్యే గెలుపు కోసం విశేషంగా కృషి చేసిన భారతి కి వరంగల్ పార్లమెంట్ టికెట్ ఇవ్వాలని లేని యెడల మహిళా లోకం ఆలోచనతో పార్ల మెంట్ కు పోటీ చేసేందుకు సై అంటున్నారని ఉమా రాజేందర్ గౌడ్ అభిప్రాయం వ్యక్తం చేశారు.

# రాహుల్ ఎప్పటికీ ప్రధాని కాలేరు.. రేవంత్ మోసం చేస్తున్నారన్న కిషన్ రెడ్డి..!

**హైదరాబాద్, మార్చి 24 (పిసిడబ్ల్యూ న్యూస్):** కాంగ్రెస్ పార్టీ నాయకుడు రాహుల్ గాంధీ ఈ జన్మలో ప్రధాని కాలేరని కేంద్ర మంత్రి, బీజేపీ రాష్ట్ర శాఖ అధ్యక్షుడు జీ కిషన్ రెడ్డి పేర్కొన్నారు. కానీ, ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చిన గ్యారంటీలను అమలు చేయడంలో విఫలమైన సీఎం రేవంత్ రెడ్డి మాట మార్చారని ఆరోపించారు. రాహుల్ గాంధీ ప్రధాని అయితేనే తెలంగాణలో గ్యారంటీలు అమలు చేస్తామని ప్రజలను రేవంత్ రెడ్డి మోసగిస్తున్నారని అన్నారు. ఆదివారం హైదరాబాద్ లోని బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో కిషన్ రెడ్డి అధ్యక్షతన రాష్ట్ర పదాధికారుల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో పార్టీ జాతీయ నేతలు సునీల్ బన్సాల్, తరుణ్ చుగ్, ఎంపీలు లక్ష్మణ్, బండి సంజయ్, సీనియర్ నేతలు డీకే అరుణ, ఈటల రాజేందర్ హాజరయ్యారు. ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహంపై వారు చర్చించారు. తెలంగాణలో తమ పార్టీకి సానుకూల వాతావరణం నెలకొందని కిషన్ రెడ్డి చెప్పారు. వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలతో ప్రజల దగ్గరకు వెళ్లాలని అన్నారు.



# గురుకుల డిగ్రీ కాలేజిల్లో ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం



**హైదరాబాద్, మార్చి 24 (పిసిడబ్ల్యూ న్యూస్):** తెలంగాణ మహాత్మా జ్యోతిబా పూలే బిసి సంక్షేమ (ఎంజెపిటిబిసిడబ్ల్యూ), ఎస్సి (టిఎస్‌డబ్ల్యూ)సంక్షేమ, ఎస్టి (టిటిడబ్ల్యూ) సంక్షేమ గురుకుల డిగ్రీ కళాశాలల్లో 2024–25 విద్యా సంవత్సరానికి ప్రవేశాలకు నోటిఫికేషన్ విడుదలైంది. ఇందుకు సంబంధించి డిగ్రీ మొదటి సంవత్సరంలో ప్రవేశాలకు ఉమ్మడి ప్రవేశ పరీక్ష– ఆర్‌డిసి సెట్ –2024 నిర్వహించనున్నారు. ఈ పరీక్ష ద్వారా డిగ్రీ కోర్సుల కు అడ్మిషన్లు జరుగుతాయి. ఇంటర్ ద్వితీయ సంవత్సరం పూర్తి చేసిన అభ్యర్థులు ఏప్రిల్ 12వ తేదీలోగా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుంది. బిసి సంక్షేమ గురుకుల సొసైటీలో 15 బాలుర కళాశాలలు, 15 మహిళా కళాశాలలు, ఎస్సి సంక్షేమ గురుకుల సొసైటీలో 26 మహిళా కళాశాలలు, ఎస్టి సంక్షేమ గురుకుల సొసైటీలో 6 బాలుర కళాశాలలు, 15 మహిళా కళాశాలలు ఉన్నాయి. 2024లో ఇంటర్ ద్వితీయ సంవత్సరం పూర్తి చేసిన విద్యార్థులు ఈ పరీక్ష రాయడానికి అర్హులు. డిగ్రీలో ప్రవేశం కొరకు ఆయా కళాశాలలో బిఎ (హెచ్‌పిఎస్, ఈపిఎస్‌పిఎ,ఈపిహెచ్, హెచ్‌ఈపి, ఈపిపి, హెచ్‌పిఈ, హెచ్‌ఈఎస్, ఐఆర్‌ఈపి, పిపిజిఈపి), బికాం (సిఎ, బిఎ, జి), బిఎస్సి (ఎంపిసి, ఎంపిసిఎస్, ఎంఎస్‌సిఎస్, బిజెడ్‌సి, ఎంబిజెడ్‌సి, ఎంపిజి, ఎంఎస్‌డిఎస్, బిజెడ్‌జి, బిటిబిసిసి, ఎంఈసిఎస్, బిబిసిసి, ఎన్‌జెడ్‌సి, ఎంఎస్‌ఎఐ, ఎంఎల్, ఎంబిజెడ్‌జి, బిబిటిసి, ఎఎన్‌పిహెచ్‌బిసి) కోర్సులు ఉన్నాయి. వీటితో పాటు బిహెచ్‌ఎంసిటి, బిబిఎ, బిఎఫ్‌టి కోర్సులు కూడా అందుబాటులో ఉన్నాయి. ప్రతి కోర్సులో 40 సీట్లు ఉన్నాయి. ఈ గురుకుల కళాశాలల్లో ప్రవేశం పొందిన విద్యార్థులకు పూర్తి ఉచితంగా విద్యా, భోజన వసతి అందిస్తారు. యూనిఫామ్స్, నోట్ బుక్స్, టెక్ట్ బుక్స్ మొదలైన సదుపాయాలు అందించబడుతాయి. కేంద్రీయ విశ్వవిద్యాలయాలలో ఉన్నత విద్యావకాశాలు అందుకునేలా విద్యార్థులను సంసిద్ధులుగా చేస్తారు. ప్రాంగణ నియామక అవకాశాలు కల్పించడం జరుగుతుంది. కావునా విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని గురుకుల విద్యాలయాల సంస్థ తెలిపింది. ఆయా కోర్సుల్లో చేరుటకు విద్యార్థులు ఆన్‌లైన్‌లో tsrdccet.cgg.gov.in ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చు. ప్రవేశ పరీక్షకు సంబంధించిన హాల్ టికెట్లు ఏప్రిల్ 21 నుంచి వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంటాయి. టిజిఆర్‌డిసి సెట్ 2024 ప్రవేశ పరీక్ష ఏప్రిల్ 28న జరగనుంది.

# మెదక్‌లో బిఆర్ఎస్‌కు స్థానికులు దొరకటం లేదా..?: రఘునందన్



**హైదరాబాద్, మార్చి 24 (పిసిడబ్ల్యూ న్యూస్):** బిఆర్ఎస్, కాంగ్రెస్ పాలనకు మధ్య తేడా కనిపించట్లేదని బిజెపి మాజీ ఎంఎల్ఏ రఘునందన్ రావు అన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వం రూ. లక్ష రుణమాఫీని పదేళ్లు పాటు చేయలేదని ఆరోపించారు. 100 రోజుల్లో రుణమాఫీ చేస్తామన్న కాంగ్రెస్ కూడా చేయలేదని రఘునందన్ మండిపడ్డారు. రాష్ట్రానికి నిధులు రావాలంటే బిజెపి ఎంపిలను గెలిపించాలని ప్రజలను ఆయన కోరారు. మెదక్ బిఆర్ఎస్ స్థానికులు దొరకటం లేదా..? అని ప్రశ్నించారు. కరీంనగర్ నుంచి తీసుకొచ్చి హరీశ్ రావును మెదక్ లో రుద్దారని ఆరోపించారు. హరీశ్ రావు చాలదన్నట్లు ఇప్పుడు వెంకట్రామిరెడ్డిని తీసుకొచ్చారని రఘునందర్ పేర్కొన్నారు. వెంకట్రామిరెడ్డిది ఏ జిల్లా.. ఏ ఊరో ఆయనకే తెలియదన్నారు. కలెక్టర్ గా వెంకట్రామిరెడ్డి ప్రజలను దోచుకున్నారని రఘునందర్ వెల్లడించారు. దోచుకున్న డబ్బులు ఖర్చుపెట్టి గెలవాలని చూస్తున్నారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు.

# నిరుద్యోగులపై టెట్ ఫీజు భారం



**పరకాల, మార్చి 24 (పిసిడబ్ల్యూ న్యూస్):** రాష్ట్రంలో త్వరలో నిర్వహించనున్న టెట్ పరీక్షా ఫీజును తగ్గించాలని పరకాల మున్సిపల్ కో ఆప్షన్ సభ్యులు ముఫీనా ఫాతిమా హమీద్ డిమాండ్ చేశారు. ఎంతో ఆశతో ఎదురు చూసిన నిరుద్యోగ యువతకు ప్రభుత్వం అధిక ఫీజును పెంచి నిరుత్సాహానికి గురిచేసిందన్నారు. గతంలో టెట్ పరీక్ష ఫీజు ఒక పేపర్ కు 200, రెండు పేపర్లకు 300 చొప్పున ఉండేదని గుర్తు చేశారు. కానీ ప్రస్తుత ప్రభుత్వం ఒక పేపర్ కు 1000, రెండు పేపర్లకు 2000 లకు పెంచడం వలన అన్ని కులాల పేద నిరుద్యోగులు ఆందోళనకు గురవుతున్నారని, తక్షణమే ప్రభుత్వం చొరవ చూపి టెట్ పరీక్షా ఫీజును తగ్గించాలని కోరారు.

# రాబోయే ఎన్నికల్లో సమర్థవంతంగా పనిచేయాలి

**- జిల్లా ఎస్పీ సుధీర్ రంనాథ కేకన్ వెల్లడి**



**తొర్రూరు, మార్చి 24(పిసిడబ్ల్యూ న్యూస్):** రోజు ఎంతో బిజీగా ఉండే పోలీస్ అధికారులు ఒకరోజు ఉల్లాసం ఉత్సాహం వస్తుందని ఆదివారం మహబూబాబాద్ లో జిల్లా ఎస్పీ శ్రీ సుధీర్ రంనాథ్ కేకన్ ఐపిఎస్ వారి ఆధ్వర్యంలో అడిషనల్ ఎస్పీ జోగుల చెన్నయ్య నేతృత్వంలో క్రికెట్ క్రీడలకు ఉత్సాహాన్ని చూపించారు. మహబూబాబాద్ జిల్లా సబ్ డివిజన్ పోలీస్ టీం తో తొర్రూర్ సబ్ డివిజన్ పోలీసులు ఫ్రెండ్లీ క్రికెట్ మ్యాచ్ ఆడటం జరిగింది.

# వరంగల్ బిజెపి లోకసభ అభ్యర్థిగా ఆరూరి రమేష్



**హనుమకొండ ప్రతినిధి, మార్చి 24 (పీసీడబ్ల్యూ న్యూస్):** వరంగల్ బిజెపి లోకసభ అభ్యర్థిగా వర్ధన్నపేట మాజీ ఎమ్మెల్యే ఆరూరి రమేష్ పేరును బిజెపి అధిష్టానం ప్రకటించింది. ఈ మేరకు బిజెపి రాష్ట్ర అధ్యక్షులు కిషన్ రెడ్డి ఆదివారం ప్రకటించిన తుది జాబితాలో ఆరూరి రమేష్ పేరును అధికారికంగా ఖరారు చేసింది. ఇటీవలే బిఆర్ఎస్ నుండి ఇటీవలే బిజెపిలో చేరారు. ఇక కాంగ్రెస్ అధిష్టానం కూడా వరంగల్ స్థానాన్ని ప్రకటిస్తే.. ఓరుగల్లులో త్రిముఖ పోటీతో ఎన్నికల ప్రచారం హోరెత్తనుంది.

# ఘనంగా మట్టల ఆదివారాన్ని జరుపుకున్న క్రైస్తవులు

**కాజీపేట, మార్చి 24(పిసిడబ్ల్యు న్యూస్):** కాజీపేట ఫాతిమా నగర్‌లోనీ ఫాతిమా మాత బృహద్దేవాలయంలో మట్టల ఆదివారం పండుగని క్రైస్తవులు ఘనంగ జరుపుకున్నారు. ఈ పండుగకు ముఖ్యులు ఓరుగల్లు పీఠ కాపరి మహా ఘన డా.. ఉడుముల బాల పండుగ పూజ ప్రార్దనలు చేశారు. అలనాడు యెరూషలేము ప్రజలు యేసును గాడిద పై కూర్చొబెట్టి దావీదు తనయ హొసన్న అంటూ పాడిన పాటలు స్మరించుకుంటూ యేసు శాంతి రాజు అని ప్రసంగించారు. ఈ పూజలో ఫాతి మా నగర్ విచారణ గురువు ఫా..కాసుమర్రెడ్డి మరియు సంఘ పెద్దలు క్రైస్తవ భక్తులు పాల్గొని దేవాలయం చుట్టు మట్టలు పట్టుకొని ప్రదక్షనతో దావీదురాజునకు హొసన్నాఅని కొనియాడారు.



## డాక్టర్ సుధాకర్ రావు సంస్మరణ సభకు హాజరైన మాజీ మంత్రులు





**తొర్రూరు, మార్చి 24(పీసిడబ్ల్యూ న్యూస్):** గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడి మృతి చెందిన పూర్వ చెన్నూరు మాజీ ఎమ్మెల్యే డాక్టర్ సుధాకర్ రావు దశ దిశ కర్మకు హాజరై వారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన మాజీ మంత్రులు. మహబూబాబాద్ జిల్లా పెద్దవంగర మండలంలోని వడ్డే కొత్త పెల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమానికి మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు, కొప్పుల ఈశ్వర్ ,ఎర్రబెల్లి దయాకర్ రావు ,సత్యవతి రాథోడ్ ,ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్, నివాళులర్పించిన వారిలో ఉన్నారు.

## రజకుల ఆరాధ్య దైవం మడేలెయ్యా స్వామివారి ఉత్సవాలు



**ఖమ్మం, మార్చి 24 (పిసిడబ్ల్యూ న్యూస్ ప్రతినిధి):**రజకుల ఆరాధ్య దైవం మడేలెయ్యా స్వామివారి ఉత్సవాలు సందర్భంగా ఖమ్మం జిల్లా మూడవ పట్టణం ఉమెన్స్ కాలేజ్ వెనక భాగంలో చాకలి ఐలమ్మ విగ్రహం వద్ద నుండి మున్నేరు బ్రిడ్జి వరకు బయలుదేరి మున్నేరు ఒడ్డున స్వామివారికి అభిషేకాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఖమ్మం జిల్లా రజక సంఘ నాయకులు పిల్లుట్ల కృష్ణ వచ్చి కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు . ఈ కార్యక్రమంలో రజక సంఘం నాయకులు మామిడాల శ్రీనివాస్ , మామిడాల మహేష్ , మామిడాల వెంకటేశ్వర్లు , సట్టు మురళి , అక్కనపల్లి శ్రీకాంత్ , కుమ్మరి కుంట్ల వంశీ , తాళ్ళూరి వెంకన్న , శివ సాయి , బాతరాజు వెంకన్న , పిల్లుట్ల శ్రీనివాస్ , తాళు ్ళరి సత్యం , మామిడాల తిరుపతిరావు , పిల్లుట్ల వెంకన్న , గుడేపు నాగరాజు, గంధం కోట , బాతురాజు చంద్రయ్య , బాతురాజు కనకయ్య తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యే సుధాకర్ రావు చిత్రపటానికి నివాళులర్పించిన ఎమ్మెల్యేలు



**తొర్రూర్, మార్చ్ 24(పిసిడబ్ల్యూ న్యూస్):** పాలకుర్తి నియోజకవర్గం లోని పెద్ద వంగర మండలంలో గల వడ్డే కొత్తపల్లిలో అనారోగ్యంతో మృతి చెందిన పూర్వపు చెన్నూరు నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే డాక్టర్ సుధాకర్ రావు దశదినకర్మకు హాజరై వారి చిత్రపటానికి ఘన నివాళు లర్పించారు.వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు.ఈ కార్యక్రమంలో ప్రభుత్వ విప్ డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ రామ చంద్రనాయక్ , పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి , పాలకుర్తి నియోజకవర్గం ఇంచార్జ్ ఝాన్సీ రాజేందర్ రెడ్డి వీరి వెంట జాటోత్ నెహ్రూ నాయక్ , కొడకండ్ల మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ఎర్రబెల్లి రాఘవరావు , పాలకుర్తి మాజీ సర్పంచ్ వీర మనేని కాంతారావు తదితర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## ఆర్థిక సహాయం అందజేసిన ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

**గంగాధర, మార్చి 24(పిసిడబ్ల్యూ న్యూస్ ప్రతినిధి):** కరీంనగర్ జిల్లా చొప్పదండి నియోజకవర్గం బోయినిపల్లి మండలం అనంతపల్లి గ్రామానికి చెందిన అలువాల రాకేష్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందగా ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించి కాంగ్రెస్ పార్టీ నాయకుల సహకారంతో 30వేల రూపాయాలను ఆర్థిక సహాయం అందజేసిన చొప్పదండి నియోజకవర్గ శాసనసభ్యులు మేడిపల్లి సత్యం మరియు కార్యకర్తలు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.



## ఎమ్మార్పీఎస్ దామెర మండల నూతన కమిటీ ఎన్నిక



**దామెర, మార్చ్ 24 (పిసిడబ్ల్యూ న్యూస్):** ఎమ్మార్పీఎస్ దామెర మండల విస్తృత స్థాయి సమావేశానికి గజ్జి ప్రదీప్ మాదిగ అధ్యక్షతన వహించగా, ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి జిల్లెల్ల మురళి మాదిగ పాల్గొని, మాట్లాడుతూ ఎస్సీల ఏ,బి,సి,డి వర్గీకరణ లక్ష్యసాధన కోసం జరుగుతున్న పోరాటం అంతిమ దశకు చేరుకుందని అతి త్వరలోనే మందకృష్ణ మాదిగ అన్న ఆధ్వర్యంలో రిజర్వేషన్ ఫలితాలు అందుతాయని ఆయన ధీమా వ్యక్తం చేశారు. మూడు దశాబ్దాల నిరీక్షణకు మాదిగ మరియు ఉప కులాల ప్రజలు అతి త్వరలోనే ఎస్సీ రిజర్వేషన్ల ఫలాలు అందరికీ అందుతాయని ఆయన అన్నారు. అనంతరం ఎమ్మార్పీఎస్ దామెర మండల నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది. ఎమ్మార్పీఎస్ దామెర మండల కమిటీ సభ్యుల వివరాలుమండల అధ్యక్షులుగజ్జి మధుకర్ మాదిగ,అధికార ప్రతినిధిచిలువేరు సూర్య కిరణ్ మాదిగ, ఉపాధ్యక్షులు వడ్డేపల్లి సాగర్ మాదిగ,ప్రధాన కార్యదర్శిగజ్జి ప్రదీప్ మాదిగ, వడ్డేపల్లి రాజేష్ మాదిగ కార్యదర్శి గోవిందు విజయ్ కుమార్ మాదిగ,చిలువేరు ప్రవీణ్ మాదిగ సహాయ కార్యదర్శి వడ్డేపల్లి రఘుపతి మాదిగ, బోర్ర రాజశేఖర్ మాదిగప్రచార కార్యదర్శివడ్డేపల్లి పవన్ మాదిగఈ కార్యక్రమంలో గోవిందు రవికుమార్ మాదిగ ఎమ్మార్పీఎస్ జిల్లా కార్యదర్శి, ఈసంపల్లి రాజు మాదిగ ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు, వడ్డేపల్లి సైలాన్ బాబు ,గజ్జి వెస్లీ తదితరులు పాల్గొన్నారు.

## రైతుల బాధలను చూస్తుంటే గుండె తరుక్కుపోతోంది: హరీష్ రావు



**హైదరాబాద్, మార్చి 24 (పిసిడబ్ల్యూ న్యూస్):**కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక రాష్ట్రంలో 180 మంది రైతులు ఆత్మహత్య చేసుకున్నారని మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావు చెప్పారు. రైతులు చనిపోతే ఒక్క రైతు కుటుంబాన్ని కూడా మంత్రులు పరామర్శించిన పాపాన పోలేదని విమర్శించారు. ఆదివారం జనగామ జిల్లా పాలకుర్తి నియోజకవర్గంలోని దేవరుప్పల మండలం చింతాబాయి తండాలో మాజీ మంత్రి హరీశ్ రావు పర్యటించి రైతుల కష్టాలను అడిగి తెలుసుకున్నారు. కాలువల్లో నీళ్లు రాక బోర్లకు నీళ్లు అందడం లేదని, పంటలు ఎండిపోతున్నాయని రైతులు హరీశ్ రావుతో ఆవేదన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా హరీశ్ రావు మీడియాతో మాట్లాడుతూ.. "రైతుల బాధలను చూస్తుంటే గుండె కదిలిపోతోంది. నీటి నిర్వహణలో కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యం కారణంగా వేలాది ఎకరాల్లో పంటలు ఎండిపోయాయి. ఒక్కోరైతు నాలుగైదు బోర్లు వేసి అప్పులపాలయ్యారు. గోదావరి నదిలో నీళ్లు ఉన్నప్పటీ ప్రభుత్వం రైతులకు అందించలేక చేతులెత్తేసింది.నీళ్లందించడం విఫలమైన ప్రభుత్వం రైతుకు వెంటనే ఎకరానికి 25 వేల నష్ట పరిహారం చెల్లించాలి. దీనిపై తక్షణమే ప్రభుత్వం స్పందించకపోతే రైతులు ఆత్మస్థైర్యం కోల్పోతారు. కాంగ్రెస్ హామీ ప్రకారం వచ్చని వడ్లకు రూ.500 బోనస్ ఇచ్చి కొనాలని డిమాండ్ చేస్తున్నాం. బోనస్ ఇవ్వకుండా పార్లమెంటు ఎన్నికల్లో ఓట్లు అడిగే అర్హత కాంగ్రెస్‌కు లేదు.ముఖ్యమంత్రి మా ఎమ్మెల్యేలను కాంగ్రెస్‌లో చేర్చుకోవడానికి వాళ్లింటికి వెళు _న్నాడు. రైతులు చచ్చిపోతుంటే మాత్రం పరామర్శించడానికి వెళ్లడం లేదు. ధైర్యం చెప్పడం లేదు. రైతులను మోసం చేసిన కాంగ్రెస్‌కు వాళ్లు గుణపాఠం చెప్తారు" అని అన్నారు.


## అమెరికా తీసుకు వెళ్తానని ఛీటింగ్

**సైబరాబాద్,మార్చి 24 (పిసిడబ్ల్యూ న్యూస్):** విదేశాలకు పంపిస్తానని చెప్పి యువతి వద్ద నుంచి కోట్లాది రూపాయలు తీసుకుని మోసం చేసిన నిందితుడిని సైబరాబాద్ సైబర్ క్రైం పోలీసులు అరెస్టు చేశారు. నిందితుడి వద్ద నుంచి ఆరు పాస్‌బుక్‌లు, పది డెబిట్ కార్డులు, మూడు మొబైల్ ఫోన్లు, నాలుగు సిమ్ కార్డులు స్వాధీనం చేసుకున్నారు. పోలీసుల కథనం ప్రకారం సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ మదీనాగూడకు చెందిన యువతి(30) నవంబర్, 2023న షాదీ. కామ్ మ్యాట్రామోని వెబ్‌సైట్‌లో ఎపిలోని విజయవాడ జిల్లా, పెనుమలూరు మండలం, పోరంకి గ్రామానికి చెందిన పొట్లూరి శ్రీబాల వంశీకృష్ణ(37) అనే వ్యక్తి రిషికుమార్ పేరుతో పరిచయమయ్యాడు. తాను గ్లెన్మార్క్ కంపెనీలో అసిస్టెంట్ మేనేజర్‌గా పనిచేస్తున్నానని చెప్పాడు. ఇద్దరు కలిసి కొద్ది రోజులు వాట్సాప్‌లో ఛాటింగ్ చేసుకున్నారు. వివాహం చేసుకునేందుకు ఇద్దరు నిర్ణయించుకున్నారు.వివాహం చేసుకున్న తర్వాత యువతిని అమెరికా తీసుకుని వెళ్తానని చెప్పాడు, అయితే అమెరికా పార్ట్‌నర్ వీసా కోసం సిబిల్ స్కోర్ 850 ఉండాలని చెప్పాడు. కానీ యువతికి సిబిల్ స్కోర్ 743 ఉండడంతో తక్కువగా ఉందని, అమెరికా వెళ్లేందుకు సిబిల్ స్కోర్ పెంచేందుకు కంపెనీ నుంచి రుణాలు ఇప్పిస్తానని నమ్మించాడు. ఆమెకు సంబంధించిన బ్యాంక్ ఖాతాల వివరాలు తెలుసుకున్నాడు. తర్వాత క్రెడిట్ కార్డు,డెబిట్ కార్డుల ద్వారా రుణాలు ఆమె పేరుతో తీసుకుని వచ్చిన డబ్బులను, పలు దఫాలుగా ఆమె బ్యాంక్ ఖాతా నుంచి రూ.2,71,79,044 కోట్లు ట్రాన్స్‌ఫర్ చేసుకున్నాడు. తర్వాత నుంచి నిందితుడు స్పందించడం మానివేశాడు. అంతేకాకుండా బాధితురాలి సోదరికి ఆస్ట్రేలియాలోని మైక్రోసాఫ్ట్ కంపెనీలో ఉద్యోగం ఇప్పిస్తానని చెప్పాడు. మైక్రోసాఫ్ట్ బోర్డుమెంబర్‌గా పనిచేస్తున్న నిర్మలా తనకు సోదరి అవుతుందని చెప్పాడు. తర్వాత నుంచి నిందితుడు స్పందించడం మానివేశడు.దీంతో తాను మోసపోయానని గ్రహించి బాధితురాలు ఈ నెల 16వ తేదీన పోలీసులకు ఫిర్యాదు చేసింది. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేసి నిందితుడు వంశీకృష్ణను అరెస్టు చేశారు. ఆన్‌లైన్‌లో బెట్టింగ్‌కు అలవాటు పడ్డ నిందితుడు మ్యాట్రిమోని వైబ్‌సైట్‌లో పలు పేర్లతో ప్రొఫైల్ పెట్టి వివాహం చేసుకుంటానని చెప్పి మోసం చేస్తున్నాడు.బాధిత యువతుల వద్ద నుంచి డబ్బులు తీసుకుని మోసం చేస్తున్నాడు. నిందితుడి చేతిలో మోసపోయిన బాధితులు హైదరాబాద్, చైతన్యపురి, సైబరాబాద్, విజయవాడ, నార్సింగి, రామగుండం, సిసిపిఎస్ హైదరాబాద్, చెన్నైలో కేసులు పెట్టారు. ఇన్స్‌పెక్టర్ రమేష్ కేసు దర్యాప్తు చేసి నిందితుడిని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు.



## కోర్టు జడ్జిమెంట్‌ను ధిక్కరించిన వ్యక్తిపై చర్యలు

**- ఎస్‌విసి మేనేజర్ చల్ల జితేందర్ రెడ్డి**



C.A. No. 489 Advocate Sri. P. Raji Reddy
Cash CF or Rs. ... stamps. O.S.No.28/2020 on the file of Prl. J.C.J., Parkal.

IN THE COURT OF PRINCIPAL JUNIOR CIVIL JUDGE AT PARKAL

Wednesday, this the 8th day of September, 2021.

Present:- SRI B.HUSSAIN, Prl. Junior Civil Judge, Parkal.

ORIGINAL SUIT No.28 OF 2020

Between:
1. M/s. Sri Venkateshwara Sales Corporation, a registered firm vide No.35 of 2015, represented by its Managing Partner Kandi Jithender Reddy.
2. Kandi Jithender Reddy, S/o. Thirupathi Reddy, Age: 50 years, Occu: Business, R/o. H.No.2-4-533, Ramnagar, Hanamkonda, Warangal city. (First and Managing Partner).
3. Kandi Manohar Reddy, S/o. Thirupathi Reddy, Age: 40 years, Occu: Business, R/o. H.No.2-4-525, Ramnagar, Hanamkonda, Warangal city. (Second partner)
... Plaintiffs

AND

Karka Ramana Reddy, S/o. Thirupathi Reddy, Age: 65 years, Occu: Agriculture, R/o. H.No.2-1-71/1, Saraswathi Nagar, Gopalpur, Hanamkonda, Warangal Urban.
... Defendant

This Suit having come before me for final hearing on 07.09.2021 in the presence of Sri P.Raji Reddy, learned Advocate for the plaintiffs, and the defendant is set ex parte, and upon hearing the arguments and perusing the material on record, and the matter having stood over for consideration till this day, this Court delivered the following:

::JUDGMENT::

The suit is filed by the plaintiffs against the defendant for specific performance of contract dated 12.04.2017, directing the defendant to execute and register a regular sale deed for the suit land of Ac. 07-35 Guntas i.e., remaining land out of the Survey No.445/A of Raghavapur village of Tekumatla Mandal of Jayashankar Bhupalpally, in favour of the plaintiffs delivering the vacant possession thereof.

The averments of the plaint in brief are, as follows:

2. The Plaintiff No.1 is the registered firm vide No.35/2015 before the District Registrar of Firms, Warangal. It is registered office is located at H.No.2-6-921, KLN Reddy colony, Hanamkonda, Warangal city, represented by its partners: 1) Kandi Jithender Reddy, and 2) Kandi Manohar Reddy i.e.,

Certified Photo Copy
Superintendent
Junior Civil Judge's Court
PARKAL

Scanned with CamScanner


**టేకుమట్ల, మార్చి 24 (పిసిడబ్ల్యూ న్యూస్):** టేకుమట్ల మండలంలోని రాగపూర్ శివారులోని భూమి విక్రయించిన వ్యక్తి రిజిస్ట్రేషన్ చేయకుండా కోర్టు జడ్జిమెంట్ ను సైతం ధిక్కరిస్తున్న వ్యక్తిపై చర్యలు తీసుకోవాలని ఎస్వీసి సంస్థ మేనేజర్ చల్ల జితేందర్ రెడ్డి అన్నారు ఆదివారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ 2017 లో రాఘవపూర్ శివారులోని సర్వే నెంబర్ 445 లో ఏడెకరాల 35 గుంటల గుట్ట భూమిని రాఘవపూర్ గ్రామానికి చెందిన కర్క రమణారెడ్డి నుండి ఎస్ వి సి సంస్థ కొనుగోలు చేసిందని అన్నారు. అట్టి భూమిని రిజిస్ట్రేషన్ కోసం రైతు కర్క రమణారెడ్డి ని కోరగా అదనపు డబ్బులు కావాలని కంపెనీ యజమాన్యాన్ని తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారని అన్నారు.గతంలో అదనపు నగదును ఇచ్చిన మరిన్ని డబ్బులు కావాలని కోరగా కోర్టును ఆశ్రయించినట్లు తెలిపారు.స్పందించిన కోర్టు 2021 సెప్టెంబర్ 8న ఎస్ వి సి సంస్థకు రైతు రిజిస్ట్రేషన్ చేయాలని జడ్జిమెంట్ ఇచ్చిన ఇప్పటివరకు భూమినీ రిజిస్ట్రేషన్ చేయకుండా తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారుని ఆవేదన వ్యక్తం చేశారు. కోర్టు తీర్పుకు వ్యతిరేకంగా కంపెనీకి చెందిన భూమిలో దేవుడు విగ్రహాలను ఏర్పాటు చేసి భూమిని కబ్జా చేసే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. కోర్టు జడ్జిమెంట్‌ను ధిక్కరిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని కోరారు.

## హెూలీ పండుగను ప్రశాంతంగా నిర్వహించుకోవాలి: ఎంపిటిసి



**చిట్యాల, మార్చి 24 (పిసిడబ్ల్యూ న్యూస్):** చిట్యాల మండల కేంద్రంలో ప్రజలు హెూలీ పడుగను ప్రశాంతంగా ప్రశాతంగా జరుపుకోవాలని ఎంపిటిసి దెబ్బటి అనిల్ ఒక ప్రకటనలో తెలిపారు. హెూలీ పండుగను పురస్కరించుకొని మండల ప్రజలకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ప్రజలందరూ పండుగను ప్రశాంత వాతావరణంలో సాంప్రదాయాల నడుమ, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా నిర్వహించుకోవాలని సూచించారు. ముఖ్యంగా యువత మద్యం సేవించి వాహనాలను నడపడం చేయడం నేరమని పేర్కొన్నారు. ప్రజలు సురక్షితమైన సహజ రంగులను వాడి పండుగను నిర్వహించుకోవాలని, రసాయన రంగులను ఉపయోగించవద్దని పేర్కొన్నారు. యువత హెూలీ పండుగ అనంతరం చెరువుల్లో లోతట్టు ప్రాంతాల్లో స్నానాలు ఆచరించే క్రమంలో జాగ్రత్తలు పాటించడం తప్పనిసరి అని సూచించారు. ముఖ్యంగా యువత తల్లిదండ్రులు పిల్లలను గమనిస్తూ వారికి సరైన పద్ధతినీ తెలియజేయాలని సూచించారు. వాహనాలు నడిపే క్రమంలో అతివేగం, ర్యాష్ డ్రైవింగ్, ట్రిపుల్ డ్రైవింగ్ వంటివి మానుకోవాలని, తెలియని వారిపై రంగులు చల్లవద్దని ఎంపిటిసి 2 దెబ్బట అనిల్ సూచించారు.

## నాంపల్లి ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ ఆత్మహత్య




**హైదరాబాద్, మార్చి 24 (పిసిడబ్ల్యూ న్యూస్):** కుటుంబ కలహాలకు తాళలేక ఓ జడ్జి ఆత్మహత్య చేసుకున్న సంఘటన అంబర్‌పేటలో ఆదివారం చోటుచేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం %ా % అంబర్ పేలో కుటుంబంతోపాటు ఉంటున్న మణికంఠ నాంపల్లిలోని జెఎఫ్‌సిఎం ఎక్సైజ్ కోర్టు ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్‌గా పనిచేస్తున్నాడు. జడ్జికి ఒక కుమారుడు ఉన్నాడు. ఇటీవల కాలంలో కుటుంబంలో తరచూ గొడవలు జరగుతున్నాయి. ఈ క్రమంలోనే జీవితంపై మనస్థాపం చెందిన మణికంఠ చున్నీతో ఇంట్లో ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని, మృతదేహాన్ని పోస్టుమార్టం కోసం ఉస్మానియా ఆస్పత్రికి తరలించారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు అంబర్‌పేట పోలీసులు తెలిపారు.

## 31న ఇండియా కూటమి మెగా ర్యాలీ

**న్యూఢిల్లీ, మార్చి 24 (పిసిడబ్ల్యూ న్యూస్):**ఢిల్లీ మద్యం విధానం కేసులో ముఖ్యమంత్రి అర్వింద్ కేజ్రీవాల్ అరెస్టుకు నిరసన సూచకంగా ఈ నెల 31న మెగా ఢిల్లీ రామ్‌లీలా మైదాన్‌లో మెగా ర్యాలీ నిర్వహించగలమని 'ఇండియా' కూటమి ఆదివారం ప్రకటించింది. దేశ రాజధానిసివిల్ లైన్స్ ప్రాంతంలోని ఢిల్లీ ముఖ్యమంత్రి అర్వింద్ కేజ్రీవాల్ అధికార నివాసంలో సోదాల అనంతరం ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఇడి) ఆయనను మనీ లాండరింగ్ నిరోధక చట్టం కింద ఈ నెల 21న అరెస్టు చేసిన విషయం విదితమే.మద్యం కుంభకోణంలో అక్రమాలు జరిగినట్లు ఆరోపణలు రాగా ఆయన పాత్ర విషయమై 'సమగ్ర, సుస్థిర దర్యాప్తు' నిమిత్తం కేజ్రీవాల్‌ను ఈ నెల 28 వరకు ఇడి కస్టడీకి కోర్టు రిమాండ్ చేసింది. 'ఇండియా' కూటమి భాగస్వామ్య పక్షాలు ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్), కాంగ్రెస్ ఆదివారం విలేకరుల గోష్ఠిలో మాట్లాడుతూ ఈ ర్యాలీ గురించి ప్రకటించారు. 'ప్రజాస్వామ్యం, దేశం ప్రమాదంలో ఉన్నాయి. దేశ ప్రయోజనాలు, ప్రజాస్వామ్యం పరిరక్షణ కోసం ఇండియా కూటమి పార్టీలు ఈ 'మహా ర్యాలీ' నిర్వహిస్తాయి అని ఆప్ నేత గోపాల్ రాయ్ వెల్లడించారు.'దేశంలో నియంతృత్వాన్ని అనుసరించడం ద్వారాను, ప్రజాస్వామ్యాన్ని అంతం చేయడం ద్వారాను ఢిల్లీ ముఖ్యమంత్రి అర్వింద్ కేజ్రీవాల్‌ను అరెస్టు చేశారు. రాజ్యాంగాన్ని, ప్రజాస్వామ్యాన్ని ప్రేమించే, గౌరవించే ప్రతి వ్యక్తిలోను ఆగ్రహం వ్యక్తం అవుతోంది. ప్రధాని మోడీ ఒకదాని తరువాత ఒకటిగా ప్రతి ప్రతిపక్ష నేతపైన బోగస్ కేసుల దాఖలుకు సంస్థలను దుర్వినియోగం చేస్తున్నారు' అని గోపాల్ రాయ్ ఆరోపించారు. '31న జరిగే 'మహా ర్యాలీ రాజకీయపరమైనది' కాదు. కాని దేశ ప్రజాస్వామ్యం పరిరక్షణకు, కేంద్రానికి వ్యతిరేకంగా వాణి వినిపించేందుకు ఇచ్చిన పిలుపు' అని కాంగ్రెస్ ఢిల్లీ శాఖ అధ్యక్షుడు అర్విందర్ సింగ్ లవ్లీ చెప్పారు.అర్వింద్ కేజ్రీవాల్ అరెస్టుపైన, లోక్‌సభ ఎన్నికలకు ముందు ప్రతిపక్ష నేతలను లక్ష్యం చేసుకొనడంపైన తమ నిరసన వ్యక్తం చేయడానికి ఇండియా కూటమి నాయకులు పలువురు శుక్రవారం ఎన్నికల కమిషన్ (ఇసి)ని కలుసుకున్నారు. ఆ సమావేశంలో ఇండియా కూటమి నేతలు ఇసికి ఒక వినతిపత్రం సమర్పించారు. ప్రతిపక్షాలను కేంద్ర సంస్థలు లక్ష్యం చేసుకుంటున్న ఇటీవలి ఉదంతాల జాబితాను, ప్రతిపక్షాలకు 'సమాన అవకాశాలు కల్పించడం లేదనే' ఆరోపణలను వారు ఆ వినతిపత్రంలో పొందుపరిచారు.

# ఎర్రబెల్లిపై ప్రేమ ఉంటే ఆయనపై వార్తలు రాయరా విలేకరులు..?

**- విలేకరుల సమావేశంలో వెల్లడించిన బిజెపి పాలకుర్తి నియోజకవర్గం ఇంచార్జ్ - పార్లమెంట్ ఎన్నికల్లో రెండు సీట్లు బిజెపి కైవసం చేసుకుంటుంది**






**తొర్రూరు, మార్చు 24(పీసిడబ్ల్యూ న్యూస్):** కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 100 రోజులు అయినప్పటికీ వారి పాలన వైఫల్యం చెందిందని రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో బిజెపి అఖండ విజయం సాధించడం ఖాయమని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు పాలకుర్తి నియోజకవర్గం ఇంచార్జ్ లేగారామ్మోహన్ రెడ్డి అన్నారు. ఆదివారం తొర్రూరు పట్టణంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఈ విషయాన్ని వెల్లడించారు. విలేకరులు అంటే అందరినీ సమానంగా చూస్తూ వార్తలు రాయాలి కానీ ఒకరిపై ప్రేమ ఉంటే వారిపై వార్తలు రాయకుండా ఉండటం సరైన పద్ధతి కాదని అన్నారు., ఫోన్ టాపింగ్ విషయంలో ఎవరు దొంగలు అనేది అందరికీ తెలుసని దొంగలు దొంగ అని రాయటంలో తప్పేమిటంటే దుయ్యబట్టారు. రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో బిజెపి గెలుస్తుందని పేర్కొంటూ సాధ్యం కానీ హామీలను ఇచ్చిన రేవంత్ రెడ్డి సర్కార్ అధికారంలోకి వచ్చి వాటిని అమలు చేయకుండా ప్రజలను మోసం చేస్తుతుందని అన్నారు, పాలకుర్తి నియోజకవర్గం ప్రజలకు ఝూన్సీ యశస్విని రెడ్డి నాయకత్వంపై విశ్వాసం రోజురోజుకు తగ్గిపోతుందని పేర్కొన్నారు. ఫోన్ టాపింగ్ వ్యవహారంలో ఎర్రబెల్లి దయాకర్ రావు జైలుకు వెళ్లడం ఖాయమని ఫోన్ టాపింగ్ వ్యవహారాలపై రాష్ట్ర ప్రభుత్వం న్యాయ విచారణ జరిపి దోషులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఈనెల 27వ తేదీన వివిధ పార్టీలకు చెందిన వారు బిజెపిలో చేరనున్నారని అన్నారు .బిజెపి పాలకుర్తి నియోజకవర్గం కన్వీనర్ పూసాల శ్రీమాన్ ఆధ్వర్యంలో మీడియా సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ జాయింట్ కన్వీనర్ సుంకరనేని కోటేశ్వరరావు,, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు క, జిల్లా నాయకులు రంగు రాములు, సాయి ఝూన్సీ, తొర్రూర్ అర్బన్ అధ్యక్షుడు పల్లె కుమార్, రూరల్ మండలాధ్యక్షుడు బి సురేష్, ప్రధాన కార్యదర్శి మరికొంత ప్రధాన నాయకులు పాల్గొన్నారు.

# నాటి రంగులు కరువయ్యాయి నేటి రంగులతో అనారోగ్యానికి గురవుతున్నారు

**- ఈ హెూలీ పండుగలు ఎందుకు జరుపుకోవాలి**








**తొర్రూర్, మార్చి 24(పిసిడబ్ల్యూ న్యూస్):** హెూలీ అంటే అగ్ని అగ్నితో పూరీతమైనదే హెూలీ. ప్రతి సంవత్సరం పాల్గొన మాసంలో వచ్చే పౌర్ణమిన ఈ హెూలీ సంబరాలను నిర్వహిస్తారు.దీనికి మరో పేరు కాముని పున్నమి కూడా పిలుస్తారు. అడవిలో మోదుగు చెట్టుకు పూలు పూసేటప్పటికీ అందరికీ అర్థమైపోతుంది త్వరలో హెూలీ పూర్ణ వస్తుందని ఈ హెూలీ పండుగకు ముందు రోజు అడవిలోకి వెళ్లి మోదుగు పూలను కోసుకొచ్చి నీటిలో నానబెట్టి వేడినీటిలో మరగబెట్టి అందులో పచ్చ కర్పూరం వేసి వడపోయేగా జాజి లాంటి కలర్ తయారయ్యేది.ఆ రోజుల్లో కానీ నేటి తరంలో రసాయనాలతో రంగులు తయారు చేస్తూ హెూలీ పండుగకి ఒకరిపై ఒకరు చల్లుకుంటూ ఆనందాన్ని ఆస్వాదిస్తున్నారు కానీ కొన్ని రసాయనాలు కంటిలో పడి కళ్ళు పోయిన సందర్భాలు కూడా లేకపోలేదు. రసాయనాలు లేనీ రంగులతో హెూలీ సంబరాలు చేసుకుంటే ఎంతో బాగుంటుందని పెద్దలు చెప్తుంటారు. నేటి రోజుల్లో వీటిని పట్టించుకునేది ఎవరు ఇది కాకుండా గ్రామాలలో జాజిరి జాజిరి జాజిరి జాజ అంటూ హెూలీ సంబరాలను చిన్నారులు ఆటపాటలు సందడి మొదలవుతుంది. ఈరన్న మల్లికొండ ఇరాగంధం పూసుకొని జామ తోటలో పండబోతే చెన్ని పాపకు తెలుగుటే అది గుండు ఇది గుండు ఇత్తడి గుండు జాజిరి జాజిరి జాజిరి కాయ అంటూ సాయంకాలం చీకటిలో చిన్నారులు ఇల్లు ఇల్లు పాటలు పాడుతూ ఇంటి యజమానులపై పాటలు పాడి వారిచే బియ్యం నగదు తీసుకొని పోతూ ఇంటి వారికి దీవెనలు అందించేవారు. హెూలీ కి ముందు రోజే కామ దానం చేసి రంగులు చల్లుకోవడం ఆనవాయితీ నేటి సమాజంలో ప్రస్తుత నవీన కాలాలను మరిచిపోతున్న నేపథ్యంలో ఇంకా అక్కడక్కడ మన సాంస్కృతి కనపడుతుంది ప్రజలు తన్మయం పొంది చీకటిలో చిన్నారులతో పాటలు పాడించుకుంటూ ఆనందం వ్యక్తం చేస్తారు.

# హెూలీ అంటే ఏమిటి?..ఈ పండుగను ఎందుకు జరుపుకుంటూరో తెలుసా?









**హైదరాబాద్, మార్చి 24 (పిసిడబ్ల్యూ న్యూస్):** హెూలీ అనేది సంస్కృత పదం. వసంత కాలంలో వచ్చే ఈ పండుగను ఇండియా, నేపాల్, బంగ్లాదేశ్ లో హిందువులు ఎంతో ఉత్సాహంగా, ఉల్లాసంగా జరుపుకుంటారు. హిరణ్య కశిపుడి కుమారుడు ప్రహ్లోదుడు విష్ణుభక్తుడు. విష్ణువును పూజించడం మాన్పించేందుకు హిరణ్య కశిపుడు ప్రహ్లోదుణ్ని ఎన్నో చిత్రహింసలకు గురి చేస్తాడు. చివరిగా తన సోదరి హెూలిక అనే రాక్షసిని చితిలో కూర్చోమని చెప్పి, ఆమె ఒళ్లో ప్రహ్లోదుణ్ని కూర్చోమంటాడు. మంటలనుంచి రక్షించే శాలువాను హెూలిక ధరించడంవల్ల ఆమెకు మంటలు అంటుకోవు. ఆమె ఒడిలో కూర్చుని ప్రహ్లోదుడు విష్ణువును ప్రార్థిస్తాడు. విష్ణ మాయతో ప్రహ్లోదుడు మంటలనుంచి బయట పడతాడు. కానీ శాలువా ఎగిరిపోవడంతో హెూలిక ఆ మంటల్లో కాలిపోతుంది. హెూలిక దహనమైన రోజుగా హెూలీ జరుపు కోవడం ఆనవాయితీగా వచ్చింది. కొన్ని ప్రాంతాల్లో హెూలీ రోజు న హెూలిక పేరుతో ఒక బొమ్మను తయారు చేసి దానికి నిప్పం టించి వేడుక జరుపుకుంటారు. తెలుగునాట కొన్ని ప్రాంతాల్లో హెూలికా దహన్ ను కామ దహనం అని కూడా అంటారు.

## ప్రశాంత వాతావరణంలో హెూలీ వేడుకలు జరుపుకోవాలి

**టేకుమట్ల ఎస్సై గోగికారి ప్రసాద్**



**టేకుమట్ల, మార్చి 24 (పీసిడబ్ల్యూ న్యూస్):** హెూలీ వేడుకలను ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావు లేకుండా ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని టేకుమట్ల ఎస్సై గోగికారి ప్రసాద్ ఆదివారం అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రంగుల కేలి హెూలీ సందర్భంగా యువత మద్యం సేవించి వాహనాలు నడపరాదని, మద్యం మత్తులో అత్యుత్సాహం ప్రదర్శిస్తూ వాహనాలు నడపడం ద్వారా అనర్థాలకు దారి తీస్తుందని టేకుమట్ల ఎస్సై ప్రసాద్ అన్నారు.

## కలెక్టర్ కార్యాలయం ముందు జర్నలిస్టుల ధర్నా



**తొర్రూర్, మార్చి 24(పిసిడబ్ల్యూ న్యూస్):** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయం వద్ద (టియుడబ్ల్యూజేఐజేయు) జర్నలిస్టుల సంఘం నాయకులు ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘం జిల్లా అధ్యక్షుడు అబ్దుల్ రెహమాన్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం విధి విధానాలు జర్నలిస్టులకు వ్యతిరేకంగా ఉన్నాయని జిల్లా వ్యాప్తంగా ఎంతో మంది జర్నలిస్టులు ఆర్థికంగా ఇబ్బందిలకు గురవుతారని అన్నారు.

## పేదింటి ఆడబిడ్డ వివాహానికి కూలర్ వితరణ



**సుల్తానాబాద్, మార్చి 24(పిసిడబ్ల్యూ న్యూస్):** పేదింటి ఆడబిడ్డ వివాహానికి కూలర్ ను అందజేసిన రిటైర్డ్ ప్రధానోపాధ్యాయులు అల్లం భాగ్యలక్ష్మి సత్యనారాయణ వివరాల్లోకి వెళ్తే సుల్తానాబాద్ మండలంలోని నారాయణపూర్ అంబేద్కర్ కాలనీ నిరుపేద కుటుంబానికి చెందిన కల్లేపెల్లి లక్ష్మణ్ కూతురు వివాహానికి సహాయం కావాలని కల్లేపెల్లి దేవేందర్ కొరగా వెంటనే స్పందించిన రిటైర్డ్ ప్రధానోపాధ్యాయులు అల్లం భాగ్యలక్ష్మి సత్యనారాయణ కూలర్ ను కుటుంబ సభ్యులకు ఆదివారం అందజేశారు.

## తాళపత్రాల పండుగ సందర్భంగా శాంతి ర్యాలీ నిర్వహణ

**- చర్చి పాస్టర్ రేవ.కె ఎం. లూకాస్**

**సుల్తానాబాద్, మార్చి 24(పిసిడబ్ల్యూ న్యూస్):** సుల్తానాబాద్లోని గోస్పెల్ చర్చి పాస్టర్ రెవ.కె.ఎం.లూకాస్ ఆధ్వర్యంలో ఆదివారం తాళపత్రాల పండుగ సందర్భంగా శాంతి ర్యాలీని నిర్వహించారు. మార్కండేయ కాలనీచర్చి నుంచి ప్రారంభమైన శాంతి ర్యాలీ, మసీదు మలుపు, శ్రీరాంపూర్ రోడ్డు, అంబేద్కర్ విగ్రహం, మార్కెట్ రోడ్డు, పోస్టాఫీసు మీదుగానిర్వహించి చర్చి వద్ద ముగిసింది అని పాస్టర్ లూకాస్ తెలిపారు. ఈ ర్యాలీలో ఆదిక సంఖ్యలో క్రైస్తవులు పాల్గొన్నారు.

